## క్లుప్తంగా

### షష్టి ఉత్సవాలకు ఉపముఖ్యమంత్రికి ఆహ్వానం


మంత్రి కొట్టు సత్యనారాయణను షష్టి ఉత్సవాలకు ఆహ్వానిస్తున్న ఉంగుటూరు నాయకులు

**ఉంగుటూరు:** కైకరంలో నిర్వహించనున్న 89వ షష్టి మహోత్సవానికి దేవదాయ శాఖమంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను ఆహ్వానించినట్లు మాజీ సొసైటీ అధ్యక్షుడు శానం నరసింహారావు, జిల్లా పంచాయతీ వింగ్ అధ్యక్షుడు పుప్పాల గోపి తెలిపారు. మంగళవారం తాడేపల్లిగూడెంలోని మంత్రి నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపీనాథపట్నం సర్పంచ్, మండల సర్పంచుల చాంబర్ అధ్యక్షుడు పుచ్చకాయల విష్ణుమూర్తి పాల్గొన్నారు

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమీక్ష


తహసీల్దార్లు, నాయకులతో సమీక్షిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ

**దెందులూరు:** భారత ఎన్నికల సంఘం నియామవళి ఆదేశాలను అన్ని రాజకీయ పార్టీలు అనుసరించాలని అధికారులు తూచ తప్పకుండా పాటించాలని దెందులూరు నియోజకవర్గ ఈఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు, తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫారం–6, 7, 8 దరఖాస్తులు ఆన్‌లైన్ తొలగింపు, నోటిఫికేషన్, పోలింగ్ బూత్‌లు, ఓటర్ లిస్టు జాబితా రాజకీయ పార్టీలకు అందచేత, ఇతర అన్ని అంశాలపై సమీక్షించారు. వైఎస్సార్ సీపీ నాయకులు బొద్దు సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, దెందులూరు, పెదపాడు, పెదవేగి తహసీల్దార్లు నాంచారయ్య, విజయ్‌కుమార్, నాగరాజు ఎన్నికల స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు ఉన్నారు.

### 3వేల క్వింటాళ్ల తడిసిన ధాన్యం గుర్తింపు


కైకరంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటరమణ

**ఉంగుటూరు:** ఉంగుటూరు మండలంలో 3వేల క్వింటాళ్ల తడిసిన ధాన్యం గుర్తించామని, ఆ ధాన్యం మొత్తం తగిన ధర ఇచ్చి కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నామని ఉంగుటూరు తహసీల్దారు వెంకటరమణ తెలిపారు. మంగళవారం గోపీనాథ్‌పట్నం తల్లాపురం, ఎ.గోకవరం, కై కరంలో తడిసిన ధాన్యం ఉన్న రైతులను ఆయన పరామర్శించి మాట్లాడారు. ఈ తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని అయినా క్షుణ్ణంగా పరిశీలించారు. తహసీల్దార్‌తోపాటు ఆయా గ్రామ వీఆర్వోలు ఉన్నారు.

### షష్టి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ


షష్టి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

**గణపవరం:** జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాకరంగా జరిగే అత్తిలి సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మంగళవారం ఆవిష్కరించారు. షష్టి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాసుబాబును కలిసి షష్టి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షష్టి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని కమిటీ సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో ఆయల ట్రస్టీ మద్దాల శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

### 14న భీమవరంలో ప్రత్యేక కార్యక్రమాలు

**ఏలూరు (టూటౌన్):** ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన విభిన్న ప్రతిభావంతులకు ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు భీమవరం డీఎన్ఆర్ కాలేజీ ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు సహాయ సంచాలకులు పి.రాకడ మణి మంగళవారం తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు గమనించాల్సిందిగా ఆమె కోరారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సీఎం జగన్ కృషి

- గుండుగొలనులో ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


గుండుగొలను పూలవీధిలో సంక్షేమ లబ్ధి పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

**భీమడోలు:** రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి సీఎం కావాలన్న ప్రజల బలమైన ఆకాంక్ష నెరవేరే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఎమ్మెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో గుండుగొలనులో సచివాయం 2 పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు ప్రారంభించారు. తొలుత ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో వాసుబాబుకు ఘన స్వాగతం పలికారు. పూలవీధితో పలు ప్రాంతాల్లోని ఇంటింటికీ వెళ్లిన వాసుబాబును వారిని అప్యాయంగా పలకరిస్తూ వారి యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నర ఏళ్లగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను వారికి అందించారు. ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వాసుబాబు మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు అవుతున్నాయని, అవినీతికి తావివ్వకుండా పారదర్శకతగా ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి అందిస్తున్నామని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పేదల అభ్యున్నతే లక్ష్యమని, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, వైస్ ఎంపీపీ డోకల వాసంతి, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, జగన్ సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ తుమ్మగుంట రంగ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, జిల్లా నేత వగ్వాల అచ్యుతరామారావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు నాగనబోయిన వెంకటేశ్వరమ్మ, నత్తా నాగిని, వార్డు సభ్యులు గొటికల మురళీ, గంటా పార్వతీ, నాయకులు నంద్యాల సుబ్బరాజు, ఆళ్తి శ్రీనివాసరావు, నల్ల శ్రీను, రామిశెట్టి శ్రీనువాసరావు, వేములమంద రామరాజు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు గుండుగొలనులో గడపగడపకు మన ప్రభుత్వం**

**భీమడోలు:** గుండుగొలను సచివాలయం 2 పరిధిలో ఈనెల 13వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. గ్రామంలోని సంతమార్కెట్ ఏరియాలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పర్యటిస్తారన్నారు. నాలుగున్నర ఏళ్లగా ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధి పత్రాలను ఎమ్మెల్యే వాసుబాబు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

### అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

**పెదపాడు:** అప్పనవీడులో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్‌లోని మారుతీ ట్రేడర్స్ యజమాని పొట్లూరు వెంకటేశ్వరరావు ఆర్థిక సాయం అందించారు.

### సమస్యలు పరిష్కరించాలి

**దెందులూరు:** న్యాయబద్ధమైన సమస్యల పరిష్కరించారని దెందులూరు మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు మంగళవారం దీక్షలు చేపట్టారు. సీఐటీయూ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు దీక్షలు చేస్తామని, వేతనాల పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు నినాదాలు చేశారు.

### కోడి పందేల స్థావరంపై దాడి

**పెదపాడు:** కోడిపందేల స్థావరంపై దాడి చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు పోలీసులు తెలిపారు. మండలంలోని కొత్తూరులో మంగళవారం కోడిపందేలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో స్థావరంపై ఎస్ఈబీ అధికారులు దాడి చేసారు. కోడి పందేలు ఆడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న కోడి, రూ. 300 నగదు సెల్‌ఫోన్, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పెదపాడు ఎస్సై చల్లా కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# కళాశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి


ఎమ్మెల్యే వాసుబాబును సన్మానిస్తున్న నారాయణపురం అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ సభ్యులు

**ఉంగుటూరు:** నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక, అభివృద్ధి నూతన కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉంగుటూరు పరిసర ప్రాంతాల పెద్దలు, ప్రముఖులు, దాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ కళాశాలను అభివృద్ధి చేయాలని, న్యాక్ అక్రిడేషన్‌లో భాగంగా కళాశాలలో కావాల్సిన మౌలిక వసతులను సమకూర్చడానికి దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామీణ ప్రాంతంలో 50 ఏళ్లుగా ఈ కళాశాల విద్యాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దిన కళాశాలను నేటి సామాజిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులతో పాటు భోధనలో ప్రామాణికమైన విద్యాసంస్థగా తీర్చించడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీకే విశ్వేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుతమున్న బి–గ్రేడ్ కంటే మెరుగైన ఏ–గ్రేడ్ సాధించడానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి చేస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రణాళిక, అభివృద్ధి నూతన కమిటీ కార్యదర్శిగా కూనప రాజు సీతారామాంజనేయ రాజు, నిర్వహణ బాధ్యతలను పాతూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సలహా మేరకు దాతలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధికి విరాళాలు ప్రకటించారు. కూనపు రాజు సీతారామాంజనేయ రాజు రూ.2 లక్షలు, పాతూరి శ్రీనివాసరాజు, బళ్ళ త్రిమూర్తులు, ముళ్ళపూడి నిర్మల, మురళి, గొల్లపల్లి నాగు, దాట్ల గంగరాజు, పాతూరి బెనర్జీ, బూరుగుపల్లి ఆంజనేయులు ఒక్కొరు రూ.లక్ష చొప్పున అందించారు. మేడవరపు మోహనరావు, అక్కిన లక్ష్మీనారాయణ, డాక్టర్ బాలు ఒక్కరు రూ.50 వేలు, యా.శ్రీనివాసరావు(డీఈ) రూ. 25వేలు, తమ్మిన శ్రీనివాసరావు రూ. 10వేలు విరాళాలు ప్రకటించారు. పూర్వ విద్యార్థి సంఘం నుంచి బ్యాచ్‌ల వారీగా విద్యార్థులు లేదా సంస్థల తరపున విరాళాలు సేకరించే బాధ్యతను బూరుగుపల్లి నాగేంద్ర సీపీడీసీ, పూర్వ విద్యార్థి సంఘ సభ్యులకు అప్పగించారు. రూ. 10 వేలకు పైగా విరాళాన్ని ప్రకటించిన దాతల పేర్లను కళాశాల ప్రాంగణంలో శిలాఫలకంపై చెక్కించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల న్యాక్ అక్రిడేషన్ ఆవశ్యకతను మదింపు విధానాన్ని సభ్యులకు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రెడ్డయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక, అభివృద్ధి సంఘ సభ్యులు కూనపురాజు సీతారామాంజనేయ రాజు, పాతూరి శ్రీనివాసరాజు, సాగిరాజు జానకిరామరాజు, దాట్ల గంగాధర రాజు, బొమ్మిడి అప్పారావు, యు.శ్రీనివాసరావు బాబ్జీ, గుణ్ణం బుల్లబ్బాయి, బళ్ల త్రిమూర్తులు, బూరుగుపల్లి నాగేంద్ర, అక్కిన లక్ష్మి నారాయణ, మరడా మంగారావు, అడపా శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధి నిమిత్తం దాతలు తమ విరాళాలను కళాశాల ప్రణాళిక, అభివృద్ధి సంఘానికి అందజేయాలని వారు కోరారు.

**విశ్లేషణా నైపుణ్యంతో గణితంలో ప్రతిభ**

ఉంగుటూరు: నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు గణిత సాధనలో విశ్లేషణా నైపుణ్యం ప్రాధాన్యతపై ఒక రోజు కార్యశాల (వర్క్‌షాప్) కళాశాలలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకే విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పోటీ పరీక్షలన్నింటికీ విశ్లేషణా నైపుణ్యం అవసరమని అన్నారు. విశ్లేషణా నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా గణితంతోపాటు అన్ని సబ్జెక్టులలో విజేతలుగా నిలిచే అవకాశం ఉందని అన్నారు. విజయవాడ పీబీ సిద్దార్థ కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సీహెచ్ శ్యాంబాబు విద్యార్థులకు వివిధ అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా షార్ట్ కట్ మెథడ్స్‌లో తక్కువ సమయంలో సమస్యలను పరిష్కరించాలో వివరించారు. కార్యక్రమ నిర్వాహకులు కళాశాల గణిత శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ పుట్టా బాబూరావు మాట్లాడుతూ పీబీ సిద్ధార్ధ కళాశాలతో అవగాహన ఒప్పందంలో భాగంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు డా.కొండ రవి, నిర్మల జ్యోతి, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య వక్తను ఎమ్మెల్యే వాసుబాబు సన్మానించారు.

# 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తాం


అడవికొలనులో నీటమునిగిన నారుమడులను పరిశీలిస్తున్న వెజ్జు వెంకటేశ్వరరావు

**నిడమర్రు:** మిచాంగ్ తుపాను ప్రభావంతో నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు ఆర్‌బీకేల ద్వారా 80 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీచేస్తామని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న, ఆకుమళ్లు నీట మునిగిన రైతులను ఆయన వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులెవ్వరూ అధైర్యపడొద్దని కష్టకాలంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎప్పుడూ రైతులకు అండగా ఉంటుందని రైతులకు తెలిపారు. కౌలు కార్డులు లేని రైతుల ధాన్యాన్ని స్థానిక సొసైటీల ద్వారా కొనుగోలుచేసి నగదు చెల్లిస్తామని స్పష్టం చేసారు. ఎక్కడైనా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే అధికారులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకు రావాలన్నారు. పంట నష్టం అంచనాలు అందిన వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. ఈ సందర్భంగా అడవికొలను, క్రొవ్విడి, చానమిల్లి, బువ్వనపల్లి, పెదనింద్రకొలను, దేవరగోపవరం తదితర గ్రామాల్లో సుమారు 2వేల ఎకరాల నారుమళ్లు దెబ్బతిన్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పర్యటనలో ఏడీఏ ఉషారాణి, ఏవో గీత, పార్టీ అధ్యక్షుడు పాపోలు సుబ్బారావు, నీటి సంఘం అధ్యక్షుడు నిమ్మల బుజ్జి, ఆర్‌బీకే చైర్మన్ సుబ్బారావు, పార్టీనేతలు నిమ్మల రమేష్, మానికల సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం సత్యనారాయణ, వీఆర్వో సాయి ఎఫ్‌డీవో ఈశ్వరి తదితరులున్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం


సీతారాంపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**ఉంగుటూరు:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం రాచూరు, సీతారాంపురం గ్రామాల సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఉంగుటూరు మండల వైస్ ఎంపీపీ శ్రీ సింగిరెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు మండల కన్వీనర్ మరడ వెంకటమంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, చేబ్రోలు సొసైటీ అధ్యక్షుడు ఎలిశెట్టి పాపారావు బాబ్జి పాల్గొని మాట్లాడారు. రాచూరు, సీతారాంపురం గ్రామాలను నాలుగేళ్లలో రూ.18 కోట్ల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసినట్టు వెంకటమంగారావు అన్నారు. సీతారాంపురంలోకి వెళ్లాలంటే గతంలో చాలా ఇబ్బంది పడే పరిస్థితిలో ఉండేదని, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చొరవతో రూ.60 లక్షల రూపాయలతో రహదారి నిర్మించినట్టు తెలిపారు. ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిరెడ్డి వెంకటరెడ్డి, దేవస్థానం చైర్మన్ చింతపల్లి సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ గంట సురేష్, మండల కార్యదర్శి లెక్కించెట్టి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొట్టాపు నాగేశ్వరరావు, రావులపర్రు సర్పంచ్ వెంకట రమణా రంగారావు, ఈఓపీఆర్డీ శంషుద్దీన్, సెక్రటరీ బాలాజీ, గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో కార్తీక పూజలు


భీమడోలులో దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

**పెదవేగి :** ఆలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. అన్ని గ్రామాల్లో భక్తులు తెల్లవారుజామున ఆలయాలకు చేరుకుని పూజలు చేసారు. విజయరాయి పురాతన శివాలయంలో మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో కొతారు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. రాయన్నపాలెంలో దేవిభూదేవి సమేత వేంటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి జ్యోతిర్లింగార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కొతారు రామచంద్రరావు, రాణి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

**ఘనంగా శివాలయాల్లో దీపోత్సవాలు**

**భీమడోలు:** కార్తీక మాసంలోని చివరి సోమవారం రాత్రి శివాలయాల్లో దీపోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు చేసారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ళ, అంబర్‌పేట, పోలసానిపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు స్వామి వార్లను దర్శించుకుని దీపాలను వెలిగించారు.

### అంగన్‌వాడీలను ప్రభుత్వం ఆదుకోవాలి

**భీమడోలు:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను తీర్చి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అన్నారు. భీమడోలులోని జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయిబాబా ఆలయం వద్ద సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్ల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నుంచి నిరవధి సమ్మెను ప్రారంభించారు.

**సమస్యలు పరిష్కరించాలి**

**పెదవేగి :** సీఐటీయూ మండల కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్ వాడీల సమస్యలపై మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఐటీయూ జిల్లా నాయకులు పి.హైమావతి, అఖిల భారత ప్రజాతంత్ర ఐద్వా మహిళా సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి శ్యామరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### సచివాలయం తనిఖీ

**చింతలపూడి:** చింతంపల్లి గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఎంపీపీ డా.రాంబాబు నాయక్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరవేయడంలో శ్రద్ధ వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ళ నాని

**ఏలూరు టౌన్:** రాబోయే నూతన సంవత్సరంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని పిలుపునిచ్చారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అయ్యంకి రాజు ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. పార్టీ బలోపేతానికి నాయకులంతా సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ళనాని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ వైఎస్‌వీ శివరావు, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల తదితరులున్నారు.

# మహిళాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి
- ఏలూరులో 'వై ఏపీ నీడ్స్ జగన్'


ఏలూరు 53వ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి

**ఏలూరు టౌన్:** రాష్ట్రంలో మహిళలను ఆర్థిక, రాజకీయ, సామాజికంగా ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి అన్నారు. ఏలూరు వన్‌టౌన్ 53వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. డివిజన్‌లోని వందలాది మంది లబ్ధిదారులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి డివిజన్‌లోని లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్–1 పార్టీ అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్, క్లస్టర్–1 మహిళా అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీదేవి,పార్టీ నాయకులు మురళీ శ్యామ్, గోపి, భగవాన్, రాధ, మంగమ్మ తదితరులున్నారు.

**సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం**

జగనన్నే మా నమ్మకం– వార్డుకు పోదాం కార్యక్రమంలో శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. రాజకీయ రంగంలోనూ 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు నామినేటెడ్ పోస్టుల్లోనూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. జేసీఎస్ క్లస్టర్–1 కన్వీనర్ మోటమర్రి సదానందం మాట్లాడుతూ పేద వర్గాలకు మేలు చేసేలా విద్యా, వైద్యం, గూడు కల్పిస్తూ గత ప్రభుత్వాలకు భిన్నంగా జగనన్న పని చేస్తున్నారని తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని సారథ్యంలో నియోజకవర్గంలోని 30 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు.

### చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ షేక్ నూర్జహాన్

**ఏలూరు (ఆర్ ఆర్‌పేట):** స్థానిక పత్తేబాదలోని చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మంగళవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా గత నవంబర్ 14 నుంచి ప్రతిరోజు అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం పదివేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేయర్ మాట్లాడుతూ పురాతనమైన ఈ దేవాలయంలో భక్తితో కోరిన కోర్కెలను పార్వతీ పరమేశ్వరులు తీర్చుతారని భక్తుల నమ్మకమన్నారు. పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఆళ్ళ నాని, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలపై నిండుగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్టు తెలిపారు.

# మానసిక వికలాంగులకు కిట్ల పంపిణీ

**కొయ్యలగూడెం:** పరింపూడిలోని దివ్యాంగుల స్కూలులో మానసిక వికలాంగులకు రోటరీ క్లబ్ మంగళవారం కిట్లు పంపిణీ చేసింది. క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ చోడిపిండి సుబ్రహ్మణ్యం సౌజన్యంతో వీటిని సమకూర్చినట్లు క్లబ్ అధ్యక్షుడు విశ్వనాథ శర్మ తెలిపారు. మానసిక వికలాంగులలో ఆత్మస్థైర్యం నింపడంతో పాటు వారు ఆటలలో ప్రావీణ్యం సాధించేలా అందజేసినటువంటి కిట్లు ఉపయోగపడతాయని తెలిపారు. సిరివెళ్ల సుబ్రహ్మణ్యం, తోట వెంకటేశ్వరరావు, బోనగిరి పాపారావు పాల్గొన్నారు.